# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

గురువారం
9 అక్టోబర్ 2025




### సహా చట్టం ప్రకారం 30 రోజుల్లో

## సమాచారం ఇవ్వాలి

**హుజురాబాద్ తాహసిల్దార్ కనకయ్య**

**జమ్మికుంట, అక్టోబర్ 8 (నినాదం):** సమాచార హక్కు చట్టం ప్రకారం పౌరులు కోరిన సమాచారాన్ని 30 రోజులలోపు తప్పనిసరిగా అందించాలని తాహసిల్దార్ కనకయ్య స్పష్టం చేశారు. సమాచారం పొందడం ప్రతి భారతీయ పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని ఆయన పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా, పట్టణంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో సదస్సు జరిగింది. యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్.టి.ఐ జిల్లా కన్వీనర్ గూడూరు స్వామి రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో విద్యార్థులు, పౌరులు పాల్గొన్నారు. తాహసిల్దార్ కనకయ్య మాట్లాడుతూ... "పౌరులు అడిగిన సమాచారాన్ని 30 రోజుల్లో ఇవ్వడంలో విఫలమైతే, సంబంధిత అధికారులు రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషన్‌కు బాధ్యులవుతారు," అని హెచ్చరించారు. సమాచార హక్కు చట్టం 2005 సంవత్సరం నుంచి అమల్లోకి వచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్ రెడ్డి, అధ్యాపకులు కొలిపాక రమేష్, మేకల నవీన్ కుమార్, స్వప్న, యాల ముత్యంరెడ్డి, అనిల్ కుమార్, మూగల రాజిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

### అల్ఫోర్స్ స్కూల్ విద్యార్థిని రాష్ట్రస్థాయి

## త్రైక్వాండో పోటీలకు ఎంపిక

**కరీంనగర్, అక్టోబర్ 8(నినాదం):** విద్యార్థులకు ప్రాథమిక దశ నుండి క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించాలని క్రీడల్లో పాల్గొనడానికి వనరులను కల్పించి విజేతలుగా తీర్చిదిద్దాల్సిన అవసరం చాలా ఉందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ కు చెందినటువంటి విద్యార్థిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల పట్ల అవకాశాలు కల్పించాలని వివిధ పోటీలలో పాల్గొనేందుకు ప్రోత్సాహకాలు అందించడం ద్వారా వారిలో దాగివున్న ప్రతిభను వెలికితీయవచ్చని అభిప్రాయపడ్డారు. క్రీడల ప్రాముఖ్యత దృష్టిలో పెట్టుకొని వార్షిక ప్రణాళికలో భాగంగా వివిధ రకాల క్రీడల పోటీలు నిర్వహించడమే కాకుండా వారిని వివిధ స్థాయిలో నిర్వహింపబడేటువంటి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని




చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో జగిత్యాల జిల్లాలో నిర్వహించినటువంటి ఎస్జిఎఫ్ జిల్లా స్థాయి త్రైక్వాండో పోటీలలో పాఠశాల కు చెందినటువంటి బి.సహస్ర, 8 తరగతి, అండర్ 17 విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చడమే కాకుండా త్వరలో మహబూబ్నగర్ లో నిర్వహించబోయేటువంటి రాష్ట్రస్థాయి పోటీలకు సైతం ప్రాతినిధ్యం ఇవ్వబోతున్నదని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన సందర్భంగా విజేతకు పుష్పగుచ్ఛంతో పాటు అర్హత పత్రాన్ని అందజేసి రాష్ట్రస్థాయిలోనూ విశేషంగా రాణించి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ**

**రాష్ట్ర యువజన నాయకులు లావూరి సురేష్**



**మిర్యాలగూడ అక్టోబర్ 8 (నినాదం):** నాగార్జునసాగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో కొండ్రపోల్ గ్రామానికి కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు లావూరి సురేష్ ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లావురి సురేష్ మాట్లాడుతూ, జైవీర్ రెడ్డి ప్రజల అభ్యున్నతికి, అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేస్తున్న దూరదృష్టి గల ప్రజానాయకుడనీ, రాష్ట్రంలో ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా ఆయన దీర్ఘాయుష్మంతులై, ప్రజల ఆశీర్వాదాలతో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు...

# కోడ్ కూసింది.. జాగ్రత్త!

**స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యాన అమల్లోకి ఎంసీసీ**

**నిఘా కోసం ప్రత్యేక బృందాల ఏర్పాటు**



**కోదాడ (నినాదం):**

***స్థానిక సంస్థల ఎన్నికలషెడ్యూల్ విడుదలైన నాటి నుంచే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్(ఎంసీసీ) అమల్లోకి వచ్చింది. ఫలితంగా అన్ని పార్టీల నాయకులు, పోటీకి సిద్ధమవుతున్న అభ్యర్థులు అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉం టుంది. ఎన్నికలు జరగనున్న గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు కోడ్ అమల్లో ఉంటుంది.***

**ఏమిటీ కోడ్ ?**

పోటీ చేసే అభ్యర్థులు, అధికారం, ప్రతిపక్ష పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులను ఎన్నికల సమయాన సమానంగా చూడడంతో పాటు నిబంధనలు మీరకుండా పర్యవేక్షించేందుకు కోడ్ అమలుచే స్తారు. ఇందుకోసం మండలాల వారీగా ప్రత్యేక బృ ందాలను సైతం ఏర్పాటుచేశారు. సాధారణ ప్రవర్తన, సమావేశాలు, ఊరేగింపులు, రోజువారీ కార్య కలాపాలు, పార్టీ కార్యక్రమాల పర్యవేక్షణ ఈ జాబితాలో ఉంటాయి.

**ఏం చేయాలి.. ఏం చేయొద్దు...**

కోడ్ అమల్లో ఉన్న నేపథ్యాన మంత్రులు అధికారిక పర్యటనలను ఎన్నికల ప్రచారంగా ఉపయోగించ కూడదు. ఎన్నికల ప్రచారం సమయంలో ప్రభుత్వ వాహనాలు ఉపయోగించొద్దు. అధికారిక వాహనాలను అధికారిక నివాసం నుంచి కార్యాలయానికి, అధికారిక పనులకే వినియోగించాలి. ఎవరైనా హోదాను దుర్వినియోగం చేస్తే అధికారిక వాహ నాలను ఉపసంహరించుకునే అవకాశముంది. కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఎవరైనా కూడా ఎన్నికల విధు ల్లో ఉన్న అధికారిని అధికారిక చర్చలకు కూడా పిలవకూడదు. స్థానిక ఎన్నికల సమయంలో వ్యక్తిగత పర్యటనకు వచ్చినా మంత్రులు అధికారులను పిలిస్తే వారు వెళ్తే కనక నిబంధనలకు విరుద్ధంగానే భావించి ఎంసీసీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటారు. అధికారంలో ఉన్న పార్టీలు సంక్షేమ పథకాలను ముద్రణ, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రభుత్వ ఖర్చులతో ప్రచారం చేయొద్దు. ప్రభుత్వ సం క్షేమ పథకాలకు సంబంధించిన ప్రకటనలు, హోర్డింగ్లు వెంటనే తొలగించాలి. ఏదైనా పని మంజూరు చేస్తూ ఉత్తర్వులు విడుదలైనా కోడ్ ముగిసే వరకు ప్రారంభించడానికి అనుమతి ఉండదు.

**ప్రచారంలో జాగ్రత్తలు**

ఎన్నికల ప్రచార సమయాన పార్టీ, అభ్యర్థులు ప్రస్తుతం ఉన్న విభేధాలను తీవ్రతరం చేయటం, పరస్పర ద్వేషాభావాన్ని పెంపొందించేలా వ్యవహ రించొద్దు. పరస్పర విమర్శల సమయాన పార్టీ విధానాలకు, కార్యక్రమాలు, గత చరిత్రకు మాత్రమే కట్టుబడి ఉండాలి. నిరాధర ఆరోపణలు చేయకూడదు. ఎన్నికల ప్రచారంలో ప్రార్థనా మం దిరాలను వేదికగా చేసుకోవద్దు. లౌడ్ స్పీకర్ల ఉప యోగానికి సైతం అధికారుల నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.




### స్థానిక ఎన్నికలకు

## మోగిన నగారా

**నేటి నుండి నామినేషన్ల స్వీకరణ**

**భీమదేవరపల్లి అక్టోబర్ 8 (నినాదం):** ఎన్నికల సంఘం ముందుగా ప్రకటించినట్టు స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ముందుగా ప్రకటించిన తేదీలలోనే ఎన్నికలు జరగనున్నాయి. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని 14 ఎంపీటీసీ స్థానాలకు, ఒక జడ్పిటిసి స్థానానికి నేటి నుండి నామినేషన్లు తీసుకోనున్నట్టు ఎన్నికల అధికారి భీమదేవరపల్లి ఎంపీడీవో వీరేశం తెలిపారు. ముందుగా ప్రకటించినట్టు 9 10 11 తేదీలలో మొదటి దఫా నామినేషన్ల స్వీకరణ, 12 తేదీన తిరస్కరణ అనంతరం అదే రోజు నామినేషన్ల తుది జాబితాను ప్రకటిస్తారు.13 అప్పిలు 14న డిస్పోజల్ 15న 3 మూడు గంటల లోపు నామినేషన్ల ఉపసంహరణ అనంతరం అభ్యర్థుల తుది జాబితా ప్రకటించనున్నట్టు తెలిపారు. 23వ తేదీన ఎన్నికలు జరగనుండగా, నవంబర్ 11న ఫలితాలు వెలువడనున్నాయి.

## రాజన్న ఆలయ దర్శనాలు నిలిపితే ఆందోళనలు తప్పవు



**పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్**

**వేములవాడ, అక్టోబర్ 8 (నినాదం):** అభివృద్ధి పేరుతో వేములవాడ రాజన్న ఆలయంలో దర్శనాలు నిలిపివేయాలనే చర్యలు తీసుకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవని పట్టణ బీజేపీ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ హెచ్చరించారు. బుధవారం బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణతో కలిసి భీమేశ్వరాలయంలో భక్తులకు ఏర్పాటు చేస్తున్న సౌకర్యాలు, పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎన్నో దేవాలయాలను అభివృద్ధి చేసినా ఎక్కడా దర్శనాలు నిలిపిన దాఖలాలు లేవని, వేములవాడలో కూడా అదే పద్ధతి కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఏ హిందూ ఆలయాల్లోనూ దర్గాలు ఉండవని, వేములవాడలో దర్గా ఎందుకు ఉందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని కోరారు. హిందూ ఆలయాల్లో సమాధులు ఉంటే వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ భీమన్న



గుడిలో ఏర్పాట్లు పూర్తికాకముందే రాజన్న ఆలయంలో దర్శనాలు నిలిపివేస్తామని వినిపిస్తోందని, అలాంటి నిర్ణయం తీసుకుంటే బీజేపీ పక్షాన భారీ స్థాయిలో ధర్నాలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పిన్నింటి హనుమాన్లు, గుడిసె మనోజ్, వివేక్ , కట్కం శ్రీనివాస్, రేగుల రాజకుమార్, మామిండ్ల లక్ష్మీరాజం, సగ్గు రాహుల్, బిల్ల కృష్ణ, నామాల శేఖర్, నేరెళ్ల సాయి, కీసర యశ్వంత్ పాల్గొన్నారు.

## తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి!

**జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత**

**జగిత్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 8 (నినాదం):** జిల్లాలోని మొక్కజొన్న రైతులను కాపాడాలని తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత అన్నారు బుధవారం రాయికల్ పట్టణం లో BRS నాయకులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆరుగాలం రైతు కష్టపడి పండించిన మొక్క జొన్న పంటను కొనుగోలు చేయకుండ, కొనుగోలు సెంటర్లు ప్రారంభించకుండా రైతులను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బంది పెడుతుందన్నారు., కనీసం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసే స్థితిలో ఈ ప్రభుత్వం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు రైతు బాంధవుడు కేసీఆర్ గారు సకాలంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి,మద్దతు ధర కల్పించి రైతుకు నష్టం కాకుండా దళారి వ్యవస్థ లేకుండా చివరి గింజ వరకు కొనుగోలు చేసిన ఘనత కేసిఆర్‌దే అన్నారు. అకాల వర్షాలకు తడిచిన మొక్కజొన్న పంటను కూడా ఎలాంటి నిబంధనలు లేకుండా కొనుగోలు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో దళారులకు రైతులు అమ్మడం తో రైతుకు ఒక క్వింటాల్కు 600 నుండి 800 రూపాయల నష్టంతో అమ్ముకుంటున్నాడు. కాబట్టి దీనికి ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించి ఈ నష్టాన్ని కూడా రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆనాడు ఓట్ల కోసం అన్ని పంటలకు మద్దతు ధర మరియు బోనస్ కల్పిస్తానని బోగస్ మాటలు చెప్పి గద్దె ఎక్కిన తర్వాత రైతుకు మొండి చేయి చూపిస్తున్నారు. వంద రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తా అని చెప్పి 22 నెలలైనా కూడా



ఇప్పటికే ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. ఉచిత బస్సు పథకం పెట్టి బస్సుల సంఖ్య తగ్గించి చార్జీలు పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తుంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలను ఈ ప్రభుత్వం మోసం చేసింది స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి రైతులతో పాటు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలందరు తీవ్రంగా విసిగి పోయినారు మళ్ళీ కేసీఆర్ గారి పాలన కావాలని తెలంగాణ ప్రజలు అంటున్నారు. జగిత్యాల నియోజకవర్గం లో స్థానిక సంస్థ ఎన్నికల్లో గులాబీ జెండా తప్పకుండా ఎగరడం ఖాయమని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతును ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ మరియు మండల అధ్యక్షులు ఎలేటి అనిల్ బర్కం మల్లేష్ కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ సాయి కుమార్ మహేష్ గౌడ్ మహేందర్ మాజీ కో ఆప్షన్ సోహెల్ మాజీ ఎంపీటీసీ రాజేందర్ గౌడ్ నాయకులు రామచంద్రం వినోద్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### జస్టిస్ సిజే గవాయిపై

## దాడిపట్ల ఖండన!

**జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య**



**డోర్నకల్/మరిపెడ అక్టోబర్ 08(నినాదం న్యూస్):** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై సుప్రీంకోర్టు ఆవరణలోనే ఆర్ఎస్ఎస్ ముసుగులోని ఉన్న మతోన్మాద న్యాయవాదిని కఠినంగా శిక్షించాలని, అరాచక న్యాయవాది బూటు కాలితో దాడి చేసిన ఘటనను ఖండిస్తున్నట్లు కేవీపీఎస్ మహబూబాద్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య అన్నారు. బుధవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంఘటనకు వ్యతిరేకంగా కెవిపిఎస్ రాష్ట్రవ్యాప్త నిరసనలు చేపట్టాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ పిలుపునిస్తుందనీ తెలిపారు. అత్యున్నతమైన న్యాయస్థానం న్యాయమూర్తి పై బూట్ కాలుతో దాడి చేసే ప్రయత్నం చేయబోయిన న్యాయవాదిని కఠినంగా శిక్షించి ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అంతేగాక ఆ న్యాయవాది చేత సిజెఐ కు క్షమాపణ చెప్పించాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం ద్వారా అందరికీ అన్ని హక్కులు కల్పించిందని, మనువాద భావజాలంతో న్యాయస్థానంలో దాడికి పూనుకోవడం సిగ్గుచేటుఅన్నారు. ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### డా.బయ్యారపు సురేందర్ వర్మకు

## నేషనల్ బెస్ట్ టీచర్ అవార్డ్

**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 8(నినాదం):** ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రఖ్యాత సంస్థ అయిన ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ (AICF) అందించే ప్రతిష్టాత్మకమైన నేషనల్ బెస్ట్ టీచర్ అవార్డు-2025కు U K B.Ed కళాశాల గోధుమ కుంట గ్రామం. కీసర మండలం నందు ప్రిన్సిపల్ గా పనిచేస్తున్న బయ్యారపు సురేందర్ వర్మను వరించింది ఈ అవార్డు అందుకోవటం పట్ల కళాశాల యాజమాన్యం డైరెక్టర్ ఉదయ్ కుమార్ కరస్పాండెంట్ డాక్టర్ విద్య స్రవంతి అభినందనలు తెలియజేశారు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు. డాక్టర్ బయ్యారపు సురేందర్ వర్మ 2007 సంవత్సరం నుండి లెక్చరర్ గా పనిచేస్తూ 2015 లో ప్రిన్సిపల్ గా పదోన్నతి పొంది విద్యా విధానంలో తన వంతు పాత్ర పోషిస్తూ వందలాదిమంది ఛాత్రోపాధ్యాయులను ఈ సమాజానికి అందిస్తూ భావి భారత పౌరులను తీర్చిదిద్దుటలో అలుపెరగని కృషి చేసినందుకు కు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా




విద్యావంతులు మేధావులు రీసెర్చ్ స్కాలర్స్ ఏఐసీఫ్ ఫౌండర్ విజయ రాజు గద్దపాటి గ అభినందించడం జరిగిందిఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి. గదరాజు చందు, డాక్టర్ ఎన్ పి . వీరస్వామి, శనిగరపు బాలకృష్ణ, అభిజిత్, సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి లాలూ ప్రసాద్, బోరెల్లి సురేష్ కూరెళ్ళ మహేష్ బాబు, సైదులు మొదలగు వారు పాల్గొన్నారు.

### కార్మికులకు

## అండగా సిఐటియు!

**బీసీ డబ్ల్యూ ఎఫ్ -జిల్లా కోశాధికారి కొండ ఉప్పలయ్య**



**డోర్నకల్/మరిపెడ అక్టోబర్ 08(నినాదం న్యూస్):** భవన నిర్మాణ కార్మికులకు అండగా నిలబడుతూ వారి హక్కుల కోసం నిరంతరం సిఐటియు పోరాడుతుందని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా కోశాధికారి కొండ ఉప్పలయ్య అన్నారు. బుధవారం హైదరాబాదులో జరుగుతున్న రాష్ట్ర మహాసభలకు జిల్లా నుండి వెళ్లిన ప్రతినిధి బృందం వెళ్ళింది. అక్కడ ఆయన అమరవీరులకు నివాళులర్పించారు. సిఐటియు పోరాట ఫలితంగానే ఇటీవల భవన నిర్మాణ కార్మికులకు ప్రమాదం భీమ, ఆరోగ్య బీమా పండు పెంచిందని తెలిపారు. ఇంకా కార్మికులకు రావాల్సిన హక్కుల కోసం నిరంతరం పోరాడుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కొండ వెంకన్న, బూషీపాక ముత్తయ్య, తదితరులు ఉన్నారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

గురువారం 9 అక్టోబర్ 2025





## విద్యార్థుల సేవా దృక్పథం అభినందనీయం

### మున్సిపల్ కమిషనర్ ఎండీ ఆయాజ్

**జమ్మికుంట, అక్టోబర్ 8 (నినాదం):** గ్రామాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ అన్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు 7 రోజులపాటు నిర్వహించిన క్యాంపు ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కమిషనర్ ఆయాజ్ మాట్లాడుతూ చదువుకునే రోజుల్లో ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనడం జరిగిందని మంచి క్రమశిక్షణతో కూడిన జీవన విధానం ఏర్పడుతుందని పేర్కొన్నారు. అనంతరం కరీంనగర్ ఎన్ఎస్ఎస్ చైర్మన్ గంగాధర్, మండల విద్యాధికారి హేమలత మాట్లాడుతూ విద్యార్థులు కళాశాల స్థాయి నుంచి దేశ సేవకు ఉపయోగపడేలా భాగస్వామ్యులు కావాలని ఇలాంటి క్యాంపులు నిర్వహించడం వల్ల అవి ఎంతోగాన ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విశ్వనాథరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదానందం తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## కష్టసమయంలో కార్యకర్తలకు అండగా ఉండడమే కాంగ్రెస్ లక్ష్యం!

### మక్కాన్ సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాగూర్

**గోదావరిఖని అక్టోబర్ 08 (నినాదం):** బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త గద్దాల విమలను పరామర్శించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్.రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, ఆయన సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ బుధవారం అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి వెళ్లి ఇటీవల ప్రమాదవశాత్తు కాలు విరిగి గాయపడిన కాంగ్రెస్ కార్యకర్త గద్దాల విమల ని ఇంటి వద్ద పరామర్శించారు.ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ విమల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, వారికి ధైర్యం చెబుతూ త్వరగా కోలుకోవాలని దేవునిని ప్రార్థించారు. పార్టీ కార్యకర్తలు ప్రజల కోసం చేసే సేవను మరువలేనివాని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గుర్తుచేస్తుంటారని వారు పేర్కొన్నారు. కష్టసమయంలో కార్యకర్తలకు అండగా నిలబడడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు.ఆమె మాట్లాడుతూ "పార్టీకి బలమైన ఆధారం మీలాంటి నిజాయితీ గల కార్యకర్తలే. మీకు ఎప్పుడూ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి తోడుగా ఉంటారు. త్వరగా కోలుకొని మళ్లీ ప్రజల సేవలో చేరాలి" అని ప్రోత్సహించారు.మనాలి ఠాకూర్ గ్రామంలోని స్థానిక మహిళలతో, కాంగ్రెస్ కార్యకర్తలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళా కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు. మనాలి ఠాకూర్ మానవతా దృక్పథం, కార్యకర్తల పట్ల చూపిన ఆదరాభిమానాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల నామినేషన్ కేంద్రాలు

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 8 (నినాదం)** ఎంపీటీసీ, జడ్పిటిసి మొదటి విడత ఎన్నికలకు నామినేషన్లు స్వీకరించేందుకు ఏర్పాటు చేసిన ఆర్.ఓ కేంద్రాలను అధికారులు బుధవారం ప్రకటించారు.మొదటి విడతలో 8 జడ్పిటిసిలు,71 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుంది. ఖిల్లా ఘనపూర్ మండల జడ్పిటిసి స్థానానికి ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. మండలంలోని 12 ఎంపీటీసీ స్థానాలకు గాను ఘనపూర్ గ్రామపంచాయతీ, సోలిపూర్, మామిడి మాడ గ్రామపంచాయతీల్లో నామినేషన్లు స్వీకరిస్తారు.గోపాల్ పేట జడ్పిటిసి స్థానానికి ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్లు స్వీకరిస్తారని, బుద్ధారం గ్రామపంచాయతీ, ఎంపీడీవో కార్యాలయం, ఏదుల గ్రామపంచాయతీలో గోపాల్ పేట మండలానికి సంబంధించిన 9 ఎంపిటిసి స్థానాలకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుంది. పెబ్బేరు మండలానికి సంబంధించిన జడ్పిటిసి స్థానానికి ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ స్వీకరిస్తారని, ఎంపీటీసీ స్థానాలకు రంగాపూర్, తోమాలపల్లి గ్రామపంచాయతీలో 9 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుంది.పెద్దమందడి మండల జడ్పిటీసీ స్థానానికి మండల అభివృద్ధి కార్యాలయంలో, 11 ఎంపీటీసీ స్థానాలకు వెల్టూర్, పామిరెడ్డిపల్లి, పెద్దమందడి ఐకెపి మీటింగ్ హాల్లో నామినేషన్ల కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. రేవల్లి జెడ్పిటిసి స్థానానికి ఎంపీడీవో కార్యాలయంలో, మండలంలోని 5 ఎంపిటిసి స్థానాలకు తలుపునూర్, రేవల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్లు స్వీకరించడం జరుగుతుంది. శ్రీరంగాపూర్ జెడ్పిటిసి స్థానానికి ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ కేంద్రం ఏర్పాటు చేయగా మండలంలోని 6 ఎంపీటీసీ స్థానాలకు శ్రీరంగాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం, రంగనాయక స్వామి దేవాలయం కామన్ హాల్లో నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. వనపర్తి మండలానికి సంబంధించి జెడ్పిటిసి స్థానానికి ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. మండలంలోని11ఎంపీటీసీ స్థానాలకు గాను చిట్యాల, పెద్దగూడెం, చందాపూర్ గ్రామపంచాయతీల్లో నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది.ఏదుల మండలానికి సంబంధించి జడ్పిటిసి స్థానానికి ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ కేంద్రం ఏర్పాటు చేసి 8 ఎంపీటీసీ స్థానాలకు గాను ఏదుల ఎంపీడీవో కార్యా లయం, సింగాయపల్లి గ్రామపంచాయతీలో నామినేషన్ స్వీకరించడం జరుగుతుందని అధికారులు వెల్లడించారు

## అడ్డగోలు హామీలిచ్చి అమలు చేయకుండా

# ప్రజలను వంచించిన కాంగ్రెస్

### కాంగ్రెస్ మోసపూరిత పాలనకు విసిగిపోయునా ప్రజలు కేసీఆర్ పాలనను కోరుతున్నారు

### మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్



**గోదావరిఖని అక్టోబర్ 08 (నినాదం):** కాంగ్రెస్ అంటేనే మోసం అని, అడ్డగోలు హామిలిచ్చి అమలు చేయకుండా ప్రజలను వచించింది రెవంత్ రెడ్డి ప్రభుత్వామని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం రాత్రి అంతర్గాం మండలం అకేనపల్లి, విస్సంపేట,పోట్యాల, మద్దిర్యాల గ్రామాల్లో కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రజలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు సమయంలో ప్రతేక్షంగా సంతకాలు చేసిన అభయహస్తం కార్డు పేరిట ప్రతి ఇంటికి అందించి నమ్మబలికి ఎన్నికల్లో గెలిచాకా హామిలను అమలు పర్చడం లేదన్నారు. ఎన్నికల సమ యంలో దొంగ హామీలు ఇవ్వడం... అధికారం లోకి వచ్చాక



మర్చిపోవడం కాంగ్రెస్కు పరి పాటిగా మారిందని మండిపడ్డారు. 420 హామీలు, ఆరు గ్యారెంటీలు ఇచ్చి, 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి 22 నెలలు గడుస్తున్నా వాటి ఊసే ఎత్తడం లేదని దుయ్య బట్టారు. వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మి కులు, దివ్యాంగులకు డబుల్ పెన్షన్లు, ఆడబి డ్డల వివాహానికి తులం బంగారం, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే ఆడ పిల్లలకు సైకిళ్లు, స్కూటీలు, రైతులకు రుణమాఫీ, నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్, విద్యా భరోసా, ఉచిత కరెంట్, గ్యాస్ వంటి పథకాల్లో ఏ ఒక్కటీ సక్రమంగా అమలు చేయలేదన్నారు. ఉద్యమకారులకు 250చదరపు గజాల ఇంటి స్థలం, రూ.5 లక్షలు ఇస్తామని నమ్మించి మో సం చేశారన్నారు. రాజీవ్ యువ కిరణాల పేరుతో నాలుగుసార్లు దరఖాస్తులు తీసుకుని, ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజా ల్లోకి తీసుకెళ్లడానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రె డెంట్ కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, పార్టీ కార కర్తలు బాకీ కార్డును గడపగడపకూ తీసుకె ప్రజలను చైతన్యం చేయాలని పిలుపు చ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల్లో ఓటు అడింగేందుకు వస్తే కాంగ్రెస్ బాకి కార్డులను ప్రజలు చూపించి నిలదీయలన్నారు. మెసాలను విసిగిపోయున ప్రజలు తిరిగి కేసీఆర్ పాలన ను కోరుకుంటున్నారని, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ కి రాబోవు ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమం లో కౌశిక హరి, మాజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు కొల సంతోష్ గౌడ్ సందేల దివ్య మల్లయ్య నారాయణదాసు మారుతి బండారి ప్రవీన్ మెండె రమేష్ రమణయ్య ముదాం తిరుపతి గాలెంకి ప్రసాద్ తోడిశెట్టి సాగర్ బొండ్ల అశోక్ రాజేష్ నాలకుంట అంజీ బరుపాటి లింగయ్య రాజిరెడ్డి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## లక్కారం మోడల్ స్కూలుకు వెళ్లే దారి నరకయాతన

**మునుగోడు అక్టోబర్ 8(నినాదం):** మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా. చౌటుప్పల్ మోడల్ స్కూల్ కు అండ్ కాలేజీకి నడుచుకుంటూ వెళ్తున్న! విద్యార్థులు రోడ్డు బాగాలేక నరకయాతన అనుభవిస్తున్నారు.వర్షాలకు రోడ్డు గుంతలు పడడం వలన ఆటోలో వెళుతున్న విద్యార్థులు నడుము నొప్పిలతో బాధ పడుతున్నారు. అదేవిధంగా, గుంటలో ఆటోలు అటు ఇటు కుదిపివేయడంతో, అవి పాడైపోవడం జరుగుతున్నది. స్కూలుకు వెళ్లే విద్యార్థుల పరిస్థితి అండ్ ఆటోలో వెళుతున్న విద్యార్థుల పరిస్థితి రోడ్లు సరిగలేక వాళ్లు పడుతున్న బాధలు అంతా ఇంత కాదు. ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని, విద్యార్థులు మరియు ఆటో యూనియన్ వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో, ఆటో యూనియన్ అధ్యక్షుడు శంకర్, ఉపాధ్యక్షులు మధు, సహాయ కార్యదర్శిలు సయ్యద్, శ్రీను, బాలరాజు, నరసింహ, యాదయ్య, అశోక్ , ఆటో డ్రైవర్లు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని మున్సిపల్ కమిషనర్ ను నాయకులను ప్రభుత్వాన్ని, మా పిల్లలకు మాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.





# వరికోతకు వానగండం



### అన్నదాతను వెంటాడుతున్న వర్షాలు

### పంటపొలాల్లో దిగబడుతున్న హార్వెస్టర్లు

### వరికోతలకు పెరిగిన ధరలు

**కోదాడ, అక్టోబర్ 8 (నినాదం):** అన్నదాతలను వానలు వెంటాడుతున్నాయి. ఒకప్పుడు చినుకు రాలక..దేవుడా వానమ్మను ఇవ్వు అంటూ మొర పెట్టుకున్న రైతులు.. ఇప్పుడు వద్దంటే వానలంటూ ఆవేదన చెందుతున్నారు. ఆరుగాలం శ్రమించి పండిస్తున్న పంటలకు వాన గండంగా మారింది. రోజూ కురు స్తున్న వానలతో కోతకు వచ్చిన పంటను తీసుకునే అవకాశం లేకుండా పోయిందని ఆవేదన చెందుతు న్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అన్నదాతలు ఎక్కువగా వరిపంట సాగుచేశారు. ఈనేపథ్యంలో కొన్ని చోట్ల పంట కోతకు రాగా, పక్షం రోజుల క్రితమే నీరు పెట్టడం మానేశారు., నాలుగురోజుకో తుపాను రైతులను కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. పంట చేతికచ్చే వరకు దినదిన గండంగానే వెళ్లదీస్తున్నారు.

**దిగబడుతున్న హార్వెస్టర్లు**

ఉమ్మడి జిల్లాలో వరి పంటే అధికంగా సాగుచేస్తున్నారు. కాగా నెల రోజులుగా కురుస్తున్న వానలతో పొలాల్లో నీరు నిలిచి ఉంది. ఒకప్పుడు కూలీలతో పంటల కోతలు అయ్యేవి. ఇప్పుడా పరిస్థితి లేదు. పొలాల్లో నీరు నిలిచి ఉండడంతో కోతలకు వెళ్లిన హార్వెస్టర్లు దిగబడిపోతున్నాయి. గంటల తరబడి వాటిని బయ టకు తీయడం ఇబ్బందిగా మారింది. పొలంలో హార్వెస్టరు దిగబడిన రైతులకే నష్టం. టైర్ల హార్వెస్టరకు గంటకు రూ.2 వేలు అవుతున్నాయి. అదే చైన్ హార్వెస్టర్ సమయం ప్రకారం ఒక గంటకు రూ.3వే లు వసూలు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో వంద లాది హార్వెస్టర్లు పంట కోతలకు సిద్ధంగా ఉనన్న వానలతో వాటి ధరలు ఆకాశన్నంటాయి. గత సీజన్ లో గంటకు రూ.2 వేలు చార్జ్ చేసిన నిర్వాహకులు ఇప్పుడు రూ.3వేలు వసూలు చేయడం రైతు లకు భారంగా మారింది.



## బీఆర్ఎస్ ప్రభుత్వంలో భూములు కోల్పోయాం

### మమ్మల్ని కాంగ్రెస్ ప్రభుత్వమే ఆదుకోవాలి

### రంగారెడ్డి జిల్లా గ్రంధాలయాల సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డికీ విన్నపించిన సోలిపేట గ్రామస్తులు

**చేవెళ్ల అక్టోబర్ 08 (నినాదం):** గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో తమ వ్యవసాయ భూమి కోల్పోయాం, మమ్మల్ని కాంగ్రెస్ ప్రభుత్వమే ఆదుకోవాలని రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల పరిధిలోని సోలిపేట గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి,ని సోలిపేట గ్రామ రైతులు కలిశారు. తమ ఆవేదనను వెళ్ళబోస్తూ షాబాద్ మండల పరిధిలోని చందన వెళ్లి గ్రామ శివారులోని సర్వేనెంబర్ 190లో సాగు చేసుకుంటున్నా వ్యవసాయ భూమిని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం, మా భూములను ఇండస్ట్రియల్ కు అన్యాయంగా లాక్కుని, తమకు అన్యాయం చేసిందని సోలిపేట గ్రామ రైతులు ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ భూములు తీసుకుని నష్టపరిహారం ఇవ్వలేదని వాపోయారు. మమ్మల్ని కాంగ్రెస్ ప్రభుత్వమే ఆదుకోవాలని ప్రాదేపడ్డారు. మధుసూదన్ రెడ్డిమధుసూదన్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ ఈ విషయాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని కచ్చితంగా సోలిపేట గ్రామం ప్రజలకు రైతులకు సహాయం అందేలా చూస్తానని వెళ్లిన అతి రైతుకు భరోసా ఇప్పించేలా చేస్తామని భరోసా అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి , రాజేందర్ రెడ్డి, విట్టల్ , నరేందర్ గారు, రమేష్ , సునంద రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య విలువలపై దాడి హేయం

### చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### ఇది అత్యున్నత హోదాలో దళితుడు ఉండటం ఓర్వని ఆధిపత్య శక్తుల దాడి

### అడ్వకేట్ రాకేష్ కిషోర్ ని కఠినంగా శిక్షించాలి

### ఐవైసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్ 7(నినాదం):** భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి మీద సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్న సందర్భంగా దాడి చేయడం అంటే న్యాయ వ్యవస్థ మీద రాజ్యాంగ స్ఫూర్తి మీద ప్రజాస్వామ్య విలువల మీద దాడి చేయడమేనని, అడ్వకేట్ రాకేష్ కిషోర్ ని కఠినంగా శిక్షించాలని ఐవైసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ అన్నారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుండి పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ విగ్రహం వరకు చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ నిరసన వ్యక్తం చేస్తూ శాంతియుత ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ వద్ద సుప్రీం ధర్మాసనంపై విధుల్లో ఉన్న చీఫ్ జస్టిస్ పై దాడి రాజ్యాంగ స్ఫూర్తిపై జరిగిన దాడిగా భావిస్తూ ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. యూత్ కాంగ్రెస్ కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు పాల సత్యనారాయణ రెడ్డిఅధ్యక్షతన జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు చీకటి మాట్లాడుతూ భారత రాజ్యాంగం పట్ల లోతైన అవగాహన, సామాజిక న్యాయం పట్ల స్పష్టత కల్గి ఎన్నో చారిత్రాత్మకమైన తీర్పులు వెల్లడించి రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టుతున్న న్యాయ కోవిదుడిగా చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి స్ఫూర్తిదాయకుడిగా నిలిచాడని అలాంటి వ్యక్తి మీద దాడికి దిగడం ఈ వ్యవస్థకు అత్యంత ప్రమాదకరమని మండిపడ్డారు. ఒక దళితుడు సుప్రీం కోర్టు చీఫ్ జస్టీస్ ఉండడం ఓర్వలేని ఆధిపత్య శక్తులు చేస్తున్న దాడి అన్నారు. విధుల్లో ఉండగానే పేపర్ రోల్ విసిరే బూటుతో దాడి చేసే ప్రయత్నం చేసిన లాయర్ రాకేష్ కిషోర్ ను చట్టప్రకారం కఠినంగా శిక్షించి, మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. సనాతన ధర్మం పేరుతో మత ద్వేషాన్ని నింపుకొని విధుల్లో ఉండగానే సుప్రీంలో దాడికి దిగడం హేయమైనదని అన్నారు. దాడి చేసిన మనోనిబ్బరాన్ని కోల్పోకుండా ఇలాంటి ఘటనలు నా దృష్టిని మళ్లించలేవు, నా పనితీరును ప్రభావితం చేయలేవని స్పష్టంగా ప్రకటించి తనపై కేసు పెట్టనని చెప్పి కోర్టులో వివిధ కేసులపై విచారణ కొనసాగించిన గొప్ప హృధారభావం ఉన్న వ్యక్తి జస్టిస్ గవాయి అని గుర్తుచేశారు. స్వతంత్రమైన న్యాయవ్యవస్థలో ఇలాంటి ఘటనలు జరగకుండా కుల, మత, రాజకీయ ఇతరత్రా ఆధిపత్య ప్రభావాలు లేకుండా కాపాడాలని ఇలాంటి చర్యలకు పాల్పడ్డ వ్యక్తులపై కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఇల్లందు ప్రెసిడెంట్ ఈసం లక్ష్మణ్, భద్రాచలం ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, అశ్వారావుపేట ప్రెసిడెంట్ గుంపుల రవితేజ, డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ లు, మతిన్, రామ్మూర్తి, పవన్ ప్రణయ్ వెంకటేష్, సోషల్ మీడియా డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ అరుణ్, మౌనిష్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు కల్లూరి సంపత్, అశోక్, ప్రేమ్, సదా, మహేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## మొదటి దశ ఎన్నికలకు నోటిఫికేషన్ పబ్లిష్ చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 8 (నినాదం):** ఎంపీటీసీ, జెడ్పీటీసీ మొదటి దశ ఎన్నికల నామినేషన్లకు 9న ఉదయం10 గంటలకల్లా నోటిఫికేషన్ పబ్లిష్ చేయాలని రిటర్నింగ్ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఎంపీటీసీ, జడ్పిటిసి మొదటి దశ ఎన్నికల నామినేషన్ల స్వీకరణపై సంబంధిత రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభ్యర్థులు నామినేషన్లను వేసినప్పుడు వారి నామినేషన్ పత్రాలను జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. నామినేషన్ వేయడానికి వచ్చే అభ్యర్థితో పాటు మరో ఇద్దరి కంటే ఎక్కువ రిటర్నింగ్ అధికారి గదిలోకి రావడానికి అనుమతించవద్దని సూచించారు.నామినేషన్ వేయడానికి వచ్చిన అభ్యర్థులు నిర్దేశించిన పత్రాలు తీసుకురాకపోతే వారి నామినేషన్ తిరస్కరించకుండా వారికి గడువుతో కూడిన నోటీసు ఇవ్వాలని సూచించారు. ప్రతి రిటర్నింగ్ అధికారి వద్ద తమ ప్రాదేశిక నియోజకవర్గం యొక్క ఎలక్ట్రోరల్ రోల్ తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు.అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లను జాగ్రత్తగా పరిశీలన చేయాలని కలెక్టర్ సూచించారు. రిటర్నింగ్ అధికారులు నామినేషన్ కేంద్రాల్లో ఎలాంటి పక్షపాతం లేకుండా వ్యవహరించాలని, ఎన్నికల సంఘం నిబంధనలకు ప్రకారమే నామినేషన్ల ప్రక్రియ నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, రిటర్నింగ్ అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గురువారం, తెలంగాణ
# నినాదం
09 అక్టోబర్ 2025
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## ముల్కనూర్‌లో ప్రజాసంఘాల ధర్నా

### సీజేఐపై దాడిని ఖండించిన జేఏసీ నాయకులు



**భీమదేవరపల్లి అక్టోబర్ 8 (నినాదం):** అక్టోబర్ 6న దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీం జస్టిస్ బి.ఆర్. గవాయి పై కాలి బూటు విసిరి అవమానపరిచిన న్యాయవాది రాకేష్ కిషోర్ దాడి చేయడాన్నీ నిరసిస్తూ బుధవారం తెలంగాణ అంబేద్కర్ సంఘము నాయకుడు చెప్యాల ప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలోప్రజా సంఘాల జేఏసీ, సిపిఐపార్టీ లు నాయకులు పాల్గొన్నారు. ముల్కనూర్ లో రాస్తారోకో చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు, జేఏసీ నాయకులు పాల్గొన్నారు. దళిత సామాజిక వర్గానికి చెందిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై మనువాదులు సిగ్గుగా దాడి చేస్తే ప్రధాని నరేంద్ర మోడీ ఖండించకపోవడం సిగ్గుచేటు, బిజెపి, ఆర్ఎస్ఎస్ నేతలు మనువాదాన్ని రెచ్చగొట్టడానికి ఇది నిదర్శనం ధర్మపీఠంపై దాడి చేయడం అంటే భారత రాజ్యాంగాన్ని అవమానపరచడమే .ప్రపంచ దేశాల ముందు తలవంపులు తెచ్చిన సంఘటనకు బాధ్యత వహించి ప్రధాని బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తున్నాం. సుప్రీం ప్రధాన న్యాయమూర్తి పైననే దాడి చేస్తే మనువాదులు సామాన్యులపై, దళితులపై ,మైనార్టీలపై, మహిళలపై ఏ రకంగా ఈ దేశంలో దాడి చేస్తున్నారు తెలుస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో కవ్వ లక్ష్మారెడ్డి, ద్యాగల సారయ్య ,ఆదరి శ్రీనివాస్, రేణిగుంట్ల బిక్షపతి, తూముల సదానందం,మాట్ల వెంకటస్వామి, అంబాల చక్రపాణి,బొల్లంపల్లి ప్రకాష్ , వేముల జగదీష్,కాదాసు ప్రవీణ్, తాడూరి చిరంజీవి, సాతూరి రాజమౌళి, గొర్రె తిరుపతి ,ఎర్ర కార్తీక్, ఏదులాపురం తిరుపతి, మంచాల చంద్రమౌళి, ముద్దమల్ల నారాయణ ,పెండ్యాల కుమారస్వామి, మ్యాదర సదానందం, మంచాల రమ, ఆదరి రమేష్, చిట్యాల ప్రసాద్, సాతూరి కుమార్,రైతు సంఘం నాయకులు తాళ్లపల్లి జగన్,ఒగ్గే శేఖర్, రావుల తిరుపతి, తాళ్లపెల్లి అయిలయ్య,పారునందుల సురేష్,తాళ్లపెల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో నందనవనం కాలనీలో సిసి రోడ్డు మంజూరు

### రోడ్డు పనులు ప్రారంభించిన కొలను వీరేందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 8 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి 18వ డివిజన్ నందనవనం కాలనీ లో కొలను హనుమంత రెడ్డి ప్రత్యేక చొరవతో మున్సిపల్ కార్పొరేషన్ నిధుల ద్వారా సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. కాలనీలో సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. రోడ్డు సమస్యను కొలను హనుమంత రెడ్డి దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించి నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తో మాట్లాడి కావలసిన నిధులను మంజూరు చేయించారు. బుధవారం కాలనీలో 18 వార్డ్ మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధనల ప్రకారం రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను గుత్తేదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, రాజేంధర్, జిత్తు, సందీప్, సాయి పాల్గొన్నారు.

## మరకత శ్రీలక్ష్మి గణపతి స్వామికి ప్రత్యేకపూజలు



**అల్వాల్, అక్టోబర్ 8( నినాదం):** కానాజీ గూడ డైరీ ఫామ్ రోడ్డులో వెలసిన శ్రీమరకత శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారికి సుప్రభాత సేవ, ప్రత్యేక అర్చనలు, హోమాలు నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వహకులు. డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి. మాట్లాడుతూ ప్రపంచం లోనే అరుదైన విశిష్టమైన మరకతం తో మూలవిరాట్టుగా మలిచిన శ్రీ మరకత లక్ష్మి గణపతి స్వామి వారి దేవాలయాన్ని భక్తుల సౌకర్యార్థం విస్తరణ చేయు నేపథ్యంలో అన్న ప్రసాద భవనం, నిత్య కళ్యాణ మండపం, కోనేరు, వేద పాఠశాల ,గోశాల ఏర్పాటు, చేయుటకు సుమారు 200 కోట్ల రూపాయల అంచనాతో స్థల సేకరణకు 50 కోట్లు రూపాయలను కేటాయించి అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న ఆయన తెలిపారు. శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయ ట్రస్ట్ .భక్తులు భూదాన మహా యజ్ఞంలో పాల్గొని, ఆలయ అభివృద్ధికి పాటుపడాలని భక్తులను కోరారు .ఈ కార్యక్రమంలో భక్తులు అనేకమంది పాల్గొన్నారు.


## రాజేశ్వరి వృద్ధుల అనాధాశ్రమంలో.. కొలన్ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి వృద్ధులకు ఆహారం అందజేసిన తరుణ్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 8 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిజాంపేట్ ముద్దుబిడ్డ కొలన్ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను రాజేశ్వరి వృద్ధుల అనాధ ఆశ్రమంలో ఎం శ్రీనివాస్ (ఆటో) ఆధ్వర్యంలో కే ఎస్ ఆర్ తనయుడు కొలన్ తరుణ్ రెడ్డి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం తరుణ్ రెడ్డి, మన్నే మహేష్ యాదవ్ రాజేశ్వరి వృద్ధుల అనాధ ఆశ్రమంలో వృద్ధుల యోగక్షేమాలను తెలుసుకొని వృద్ధులకు ఆహార పదార్థాలు స్వయంగా వడ్డించారు. తండ్రికి తగ్గ తనయుడుగా నిలిచాడు. ఈ కార్యక్రమంలో గౌస్, సురేష్ నాయక్, ప్రసాద్ గౌడ్, బాలకృష్ణ, సుధాకర్, మిర్చి, భూషణం, మధు, గోపాల్, సత్యవతి, వరలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కేఎస్ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభం



**సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 8 ( నినాదం):** శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల జాతీయ సేవా సమితి ఏడు రోజుల ప్రత్యేక శిబిరాన్ని బుధవారం సూర్యాపేట మండలం ఏనుబాముల గ్రామంలో నిర్వహించారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్-ఎస్ కోఆర్డినేటర్ మద్దిలేటి పసుపుల కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఆర్ శాస్త్రి తో కలిసి ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు ఏడు రోజుల ప్రత్యేక శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలో నిరక్షరాస్యత, సీజనల్ వ్యాధులు మూఢనమ్మకాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.. ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను ఉపాధ్యాయులను గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు మధుసూదన్, సృజన వాలంటీర్లు శ్రీవల్లి, మధు, కోమల్, భాను, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య రక్షణ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు కుట్రలు

దేశ ప్రధాన న్యాయమూర్తి మీద దాడి అంటే అది భారత రాజ్యాంగంపై జరిగినట్టే..

దోషిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ మల్కాజిగిరి సిపిఎం నాయకుల ధర్నా




**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,అక్టోబర్8,(నినాదం):** భారత ప్రజాస్వామ్య ఆత్మను ప్రతిబింబించే న్యాయక్షేత్రం మన సుప్రీంకోర్టు. అక్కడి తీర్పులు, వ్యాఖ్యలు దేశానికి దిశానిర్దేశం చేస్తాయి. అలాంటి ప్రదేశంలో ఏకంగా ప్రధాన న్యాయమూర్తి మీదే దాడికి పూనుకోవడమంటే.. అది మనదేశ ప్రజాస్వామ్య హృదయాన్ని గాయపరచడమే అని సిపిఎం మల్కాజిగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో మల్కాజిగిరి క్రాస్ రోడ్స్ లో నిరసన ప్రదర్శన చేసారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి మండల కార్యదర్శి గుంటి లక్ష్మణ్ మాట్లాడుతూ రాకేశ్ కిశోర్ అనే న్యాయవాది చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ పై బూటు విసరడానికి యత్నించడం కేవలం వ్యక్తిగత ఆవేశం మాత్రమే కాదు, అది నేరుగా ఈ దేశ న్యాయవ్యవస్థ స్వతంత్రతపై, రాజ్యాంగ విలువలపై చేసిన రాజకీయ దాడి అని అన్నారు. సోమవారం జరిగిన ఈ అమానుషాన్ని ఒక ప్రణాళికాబద్ధమైన రాజకీయ మానసికతకు ప్రతిబింబంగానే అర్థం చేసుకోవాలి అని, ఇది యాదృచ్ఛికం ఎంతమాత్రమూ కాదు అని, దేశంలో స్వతంత్ర సంస్థలను క్రమంగా బలహీనపరిచే ఒక రాజకీయ ధోరణి గత కొన్నేళ్లుగా ఒక పద్ధతి ప్రకారం సాగుతోంది అని, నాటి గాడ్సే నుంచి నేటి రాకేశ్ కిశోర్ వరకు ఇదే రీతి, ఇదే నీతి కనబడుతోంది అని, ఇవి 'వ్యక్తిగత అసహనాలు' కాదు, 'వ్యవస్థీకృత అసహనాలు'అని అన్నారు. సీనియర్ నాయకుడు కృపాసాగర్ మాట్లాడుతూ ఈ ఘటనల వెనుక ఒక మతమౌఢ్యపు చీకటి ఉంది. అది ఈ దేశ లౌకికవాద హృదయంపై దాడి చేస్తోంది అని అన్నారు. రాజ్యాంగబద్ధమైన న్యాయసభ పై మతభావాల మోత మోగించాలనే ప్రయత్నం మహా ప్రమాదకరమైనదని అన్నారు. ఇలాంటి సందర్భాల్లో మౌనం ఈ మనువాదులకు మద్దతే అవుతుంది. న్యాయవ్యవస్థను బలహీనపరచే ప్రయత్నాలకు రాజకీయ ప్రోత్సాహం దొరకడం అత్యంత ప్రమాదకరం. దేశంలో చట్టపరమైన నిర్ణయాలకన్నా మతపరమైన హుకూములు పైచేయి సాధించాలనే దిశగా కొందరు వ్యవస్థీకృతంగా కదులుతున్నారు. ఈ ధోరణి ఇలాగే కొనసాగితే అది ఈ దేశ మనుగడకే ప్రమాదకరం అని, ఈచర్యకు పాల్పడ్డ వ్యక్తిని శిక్షించడం ఒక్కటే కాదు, అతన్ని ఈ చర్యకు ప్రేరేపించిన భావజాలాన్ని నిర్మూలించే చర్యలు తీసుకోవాలి, న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసం నిలవాలి అంటే.. ఇలాంటి దాడులను కఠినంగా ఎదుర్కోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటి లక్ష్మణ్, కృపాసాగర్, విజయ్ కుమార్, శ్రీనివాస్, మంగ,సూర్యకుమార్, ప్రదీప్ దాస్ గుప్తా, మురళీమోహన్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

### ఆరేళ్ల తర్వాత వ్యవసాయ వర్సిటీకి..

## ఆర్టీసీ బస్సులు పునః ప్రారంభం



**మహేశ్వరం, అక్టోబర్ 8 ( నినాదం) :** రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనం, కళాశాల, వివిధ కేంద్ర పరిశోధన సంస్థలలో పనిచేసే బోధన, బోధ నేతర సిబ్బంది, విద్యార్థులు ఈ సంస్థలని సందర్శించే రైతులతోపాటు సమీప కాలనీలు ప్రేమావతిపేట, బుద్వేల్ తదితర ప్రాంతాల ప్రజలకి 60 ఏళ్లుగా అందుబాటులో ఉన్న ఆర్టీసీ బస్సులను 2019 నాటి వ్యవసాయ విశ్వవిద్యాలయ అధికారులు అర్ధాంతరంగా నిలిపివేశారు. దానితో నాటి నుంచి సిబ్బంది, విద్యార్థులు, రైతులు, ప్రజలు రవాణా పరంగా తీవ్ర అసౌకర్యానికి గురి అవుతూ వచ్చారు. ఈ నేపథ్యంలో గత ఏడాది అక్టోబర్ లో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. బస్సుల పునరుద్ధరణ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నాటి వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ విసి సజ్జనార్ దృష్టికి తీసుకొచ్చారు, లేఖలు రాశారు. ఉపకులపతి వినతికి స్పందించిన ఆర్టీసీ అధికారులు గత ఆరు నెలలుగా ట్రాఫిక్ సర్వే నిర్వహించారు. దసరా కానుకగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి బస్సులు పునః ప్రారంభించనున్నట్లుగా ఆర్టీసీ అక్టోబర్ 1వ తేదీన అధికారిక సమాచారాన్ని వ్యవసాయ విశ్వవిద్యాలయ అధికారులకు అందించింది. ఆమేరకు ఈరోజు రాజేంద్రనగర్ లోని కళాశాల వద్ద బస్సు సర్వీసులను ఉపకులపతి అల్దాస్ జానయ్య, ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం. రాజశేఖర్ లు లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జి ఈ సిహెచ్ విద్యాసాగర్, విశ్వవిద్యాలయ, ఆర్టీసీ ఉన్నత అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సర్వీసుల్ని ప్రారంభించినందుకు ఆర్టీసీ నాటి వి సి, ఎండి సజ్జనార్ కి అలాగే ఆర్టీసీ వి సి, ఎండి గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వ్యవసాయ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి వై. నాగిరెడ్డి కి ఉపకులపతి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత కొన్నేళ్లుగా బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు సుమారు రెండు కిలోమీటర్లు కాలినడకన కార్యాలయాలకు, కళాశాలకి రావాల్సి వచ్చేదని జానయ్య అన్నారు. ఈ బస్సు సౌకర్యం పునః ప్రారంభం వల్ల 80 శాతం ఉన్న మహిళ విద్యార్థులు, మహిళా సిబ్బందికి మహాలక్ష్మి పథకం ప్రయోజనాలు పొందే అవకాశం కలిగిందని జానయ్య హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న కళాశాలలు, పరిశోధన సంస్థలకు కూడా సమీప ప్రాంతాల నుండి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఉపకులపతి జానయ్య ఆర్టీసీ విసి, ఎండి, . నాగిరెడ్డి కి విజ్ఞప్తి చేశారు. తద్వారా రైతులు, విద్యార్థులు, సిబ్బంది ఆయా కళాశాలలు, పరిశోధన సంస్థలకి వచ్చి వెళ్లడానికి సౌకర్యంగా ఉంటుందని జానయ్య వివరించారు.

## ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు

- ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలం కబ్జా
- 50 అక్రమ నిర్మాణాలు నిర్మాణం
- పట్టించుకోని రెవెన్యూ అధికారులు



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 8 (నినాదం):** మేడ్చెల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మండలంలోని సర్వే నంబర్ 120/1 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. కోర్టు ఆర్డర్ పేరుతో కబ్జాదారులు భూమిని ముక్కలు ముక్కలుగా చేసి అమాయకులకు కట్టబెట్టి కోటి రూపాయలు దండుకుంటున్నారు. ఇంత జరుగుతున్న రెవెన్యూ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటని స్థానిక ప్రజలు .60 గజాల ఇల్లుపై సామాన్యుడు ఒక గోడ వేస్తే"అక్రమ నిర్మాణం" అంటూ జెసిబీతో కూల్చేస్తారు కదా! కానీ 5 ఎకరాల ప్రభుత్వ భూమిలో 50 రూములు కట్టినా రెవెన్యూ అధికారులు సిబ్బందికి కనిపించడం లేదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రెవెన్యూ అధికారుల కన్నస్లోనే ప్రభుత్వ భూములన్ని కబ్జా అవుతున్నాయని కబ్జాదారులను కాపాడడానికి రెవెన్యూ అధికారులు పూర్తిగా సహకరించడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగరాలి

- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మల్హర్ అక్టోబర్ 08 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండల కేంద్రం తాడిచెర్ల. గ్రామంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ బాకీ కార్డులు మలహర్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో గడప గడపకు పంపిణి చేసారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు వస్తే అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ ఇచ్చి గద్దెనెక్కిన తరువాత అమలు చేయలేదో కాంగ్రెస్ నాయకులను నిల దీయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మలహర్ మండల అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి, మాజీ జడ్పీటీసీ గోనె శ్రీనివాస్ రావు,బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు జాగరీ హరీష్, మాజీ పాక్స్ చైర్మెన్ రామారావు, మండల నాయకులు కోట రవి గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు అన్నమనేని మధుసూదన్ రావు, మరియు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శుభకార్యాలకు హాజరైన ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి



**వికారాబాద్, అక్టోబర్ 8 (నినాదం ):** వికారాబాద్ జిల్లాకు సంబందించిన నాయకులకు చెందిన పలు శుభకార్యాల్లో బుధవారం ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన ఈ శు భాకార్యలకు ఆయన ఎంతో ఓర్పుతో తిరిగి వెళ్ళారు. దీంతో నిర్వాహకులు అందుకు కృతజ్ఞతలు తెలిపారు. పలు వివాహాల్లో నూతన వధు వరులను ఆశీర్వదించారు.



## చిన్నపిల్లల టీకా(వ్యాక్సిన్) కార్యక్రమంలో పాల్గొన్న లావురి సురేష్

**మిర్యాలగూడ అక్టోబర్ 8( నినాదం):** మండల పరిధిలోని కొండ్రపోల్ గ్రామంలోని రాష్ట్ర ప్రభుత్వం చిన్నపిల్లలకు వేసేటువంటి టీకాలను బుధవారం నాడు సబ్ సెంటర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్నపిల్లల టీకా వ్యాక్సిన్ వేసే కార్యక్రమంలో సురేష్ పాల్గొనడం జరిగింది. వారి వెంట ధరావత్ రాము నాయక్ మరియు హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మోడీ జీఎస్టీ తగ్గించినందుకు బిజెపి ఆధ్వర్యంలో ర్యాలీ







**అల్వాల్, అక్టోబర్ 8( నినాదం):** అల్వాల్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దసరా దీపావళికి నరేంద్ర మోడీ దేశ ప్రజలకు జీఎస్టీ తగ్గింపు ప్రజలకు ఊరట కలిగిందని తెలియపరిచారు. ఈ తగ్గింపుతో ధరలు గణనీయంగా ప్రజలకు భారీ భారం తగ్గాయని ,రోజువారి జీవనంలో వినియోగించే నూనె పేస్టు సబ్బు మిఠాయిలు దుస్తులు బైకులు, కార్ల పైన తగ్గింపు సామాన్యునికి మేలు చేస్తూ స్వదేశీ వస్తువులను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.జిఎస్టి తగ్గించిన ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సేవ అల్వాల్ నుండి ఇందిరా గాంధీ విగ్రహం భారీ ర్యాలీ పాదయాత్ర కొనసాగించారు .ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మల్లికార్జున గౌడ్, తూప్రా లక్ష్మణ్ ముదిరాజ్ , కృష్ణారెడ్డి, అజయ్ రెడ్డి ,శ్రీధర్ రెడ్డి, మాధవ్ ,అనిల్ యాదవ్ , శ్రీనివాస్, కర్ణ శ్రీ, అనిల్, మూవీ సుజాత, పద్మిని, రామ్ సింగ్, ఆనంద్,, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం



**మహేశ్వరం, అక్టోబర్ 8 ( నినాదం):** మహిళ అదృశ్యమైన సంఘటన బుధవారం పాహాడిషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నల్లగొండ జిల్లా మండలం గుడిపల్లి గ్రామానికి చెందిన గజ్జల సంధ్యా రాణి (32) భర్త గజ్జల శ్రీకాంత్ రెడ్డి తో కలసి జీవనోపాధి కోసం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ లో లక్ష్మి ఆస్పత్రి సమీపంలోని కర్రీ పాయింట్ నడిపిస్తున్నారు. సోదరుడి ఇంట్లో ఫంక్షన్ ఉందని ఎల్లారెడ్డి గూడకు వెళ్లి ఈనెల 1న ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి చేరుకోలేదు. కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం చుట్టుపక్కల ఈ ప్రాంతాల్లో వేతికించడం తో పాటు తెలిసిన వారికి ఫోన్ లో ఆరా తీసిన ఫలితం లేకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్ కు ఆశ్రయించారు. బాధితుల భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న బండ నర్సింలు



**సిద్దిపేట, నినాదం:** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్దగుండవెల్లి గ్రామంలో శ్రీ రేణుక మాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన జర్నలిస్టు జెడ్పిటిసి టికెట్ ఆశిస్తున్న అభ్యర్థి బండ నర్సింలు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో మహిమలున్న అమ్మవారిగా దర్శనమిస్తున్న అమ్మవారిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని, కోరిన కోరికలను తీర్చే అమ్మవారిగా దర్శనమిస్తూన్నారని, అందుకోసమే అమ్మవారిని దర్శించుకోవడం జరిగిందని వారు తెలిపారు అదేవిధంగా శ్రీ రేణుకా మాత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బండ నర్సింహులు అమ్మవారి చిత్రపటం బహుమానంగా ఇచ్చి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ రేణుకా మాత ఆలయ కమిటీ చైర్మన్ ఏల్పుల మహేష్, తెలంగాణ తేజం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి యాడవరం భాస్కర్ గౌడ్, అఖిల్ రాజ్ ఫౌండేషన్ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ బిట్ల భాస్కర్, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి రిపోర్టర్ దండు రాజు, సద్ది ప్రభాకర్ రెడ్డి, బిట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.